విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం: కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం లో ఈ నెల 22న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన జరగనున్న నేపథ్యంలో శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లను మాజీ మంత్రివర్యులు, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మతో కలిసి శుక్రవారం పర్యవేక్షించారు. మొదటిగా సీఎం బహిరంగ సభ ప్రాంగణం కోసం నిర్దేశించబడిన చిలకలపూడి ఈతకొలను సమీపంలో గల ఎనిమిదిన్నర ఎకరాల భారత్ స్కౌట్స్, గైడ్స్ ప్రాంతీయ శిక్షణ శిబిర మైదానాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని హెలిపాడ్ ప్రాంతాన్నీ పరిశీలించారు. ఈనెల 22వ తేదీన మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి ఓడరేవు నిర్మాణ పనులు లాంఛనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో సభ ప్రాంగణం, ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో పరిశీలించి ఏర్పాట్ల గురించి సమీక్ష అధికారులతో చేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే ప్రాంతాన్ని పరిశీలించి.. భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా వేగవంతం చేయాలని పోలీస్ అధికారులను కోరారు. తర్వాత స్థానిక గిలకలదిండిలో రూ.348 కోట్లతో ఫిషింగ్ హార్బర్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ మ్యారీ టైం పేజ్ -1 ఫిషింగ్ హార్బర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మునిరెడ్డి , సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్ డి ఎస్ ప్రసాద్ ఫిషింగ్ హార్బర్‌లో ప్రస్తుతం జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. మత్స్యకారులు ఫిషింగ్ చేశాక దిగుమతి కోసం ఒకేసారి 600 బోట్లు నిలబెట్టుటకు 790 మీటర్ల 'కే' వాల్ కూడా నిర్మించడం ఈ ఫిషింగ్ హార్బర్ లో జరుగుతుందని, మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు వివరించారు.

జిల్లా రైతు సంఘం నాయకుల అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగో లు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో సీఎంఓ'కు రాలీగా బయలుదేరిన కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. జొన్న, మొక్కజొన్న, పసుపు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. అరెస్టు అయిన వారిలో కృష్ణాజిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాము , కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎం. ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు అట్లూరి వెంకటేశ్వరావు, నాయకులు గోగినేని అత్తయ్య, దర్శి జోషి, నాగరాజు, రెడ్డి, వక్కలగడ్డ పాలకేంద్రం అధ్యక్షులు మల్లు పెద్ది నాగభూషణం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాల శాఖా గ్రంధాలయం నందు సమ్మర్ క్యాంపు గ్రంధాల అధికారి ఎం శరత్ కుమార్ ఆధ్వర్యంలో 5వరోజు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ స్కూల్ ఘంటసాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఘంటసాల పోలీస్‌డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాగరాజు పాల్గొని విద్యార్థులతో కథలు చదివించి, చెప్పించారు.

వెనిగండ్ల అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ: టీడీపీ నాయకులు వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ప్రారంభమైన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని గుత్తా చంటి, లింగం చిట్టిబాబు, అందుగల యేసుపాదంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కేంద్రం వేసవికాలం ముగిసే వరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర-పెడన: జీవో నెంబర్ 1ని హైకోర్టు కొట్టి వేయడం వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. బ్రిటిష్ వారి బూట్లలో కాళ్లు పెట్టి పరిపాలన చేస్తున్న జగన్ ప్రభుత్వం ప్రాథమిక హక్కులను విఘాతం కలిగేలా జీవో నెంబర్ 1 ప్రతిపక్ష నాయకుడు, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సభలకు స్పందన, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందన, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజా పోరాటాలకు అణగదొక్కాలని జీవో నెంబర్ 1ని ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. జీవో నెంబర్ 1 ని తక్షణమే రద్దు చేయాలని టీడీపీ ఆందోళనలు చేసింది. హైకోర్టులో పిటిషన్ వేసిన సీపీఐ నాయకులు రామకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లకుండా ఉండాలి. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్ష పార్టీలు చేసే ప్రజా వ్యతిరేక పోరాటాలకు ఉక్కు పాదం మోపకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు.

సోమవారం నుంచి ఇంటర్ ప్రవేశాలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు అందజేస్తామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ బీవీఎస్ఆర్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, గ్రూపుల్లో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, అలాగే వృత్త విద్యా కోర్సులైన ఎంఈటీ, ఏఅండ్‌టీ, ఓఏఎస్ గ్రూపులకు దరఖాస్తుల కోరుతున్నామని వివరించారు. ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు దరఖాస్తులు పంపిణీ చేస్తామని జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6శాతం, బీసీలకు 29 శాతం, ఈడబ్ల్యూఎస్ 10 శాతం చొప్పున బాలికలకు 33.33 శాతం చొప్పున సీట్లు కేటాయిస్తామన్నారు.

గూడపాటికి ముక్కామల అభినందన

విశాలాంధ్ర-గన్నవరం: గుడివాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయేన గూడపాటి ప్రకాష్ బాలుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరవు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగాఉమామహేశ్వరవు నూతన కమిటీ సిపిఐ పార్టీతో పాటు రైతు సంఘం కు అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో సిపిఐ పార్టీకి ఎనలేని సేవాలు అందించిన గుడపాటి సువిశ్వేశరవు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పర్యావరణరహిత జీవనశైలిపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులను వివరణ అడగటం తదుపరి మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అలాగే జరగబోవు పనుల గురించి విస్తృత స్థాయిలో సమీక్షించారు. తదుపరి సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులచే పర్యావరణరహిత జీవనశైలి గురించి ఎంపీపీ ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, వైస్ ఎంపీపీ పిచ్చుక గంగాధర్, మండలం ఆర్.బి.కె చైర్మన్ పర్వం పెదబాబు, ఎండిఓ సుబ్బారావు, ఎంఆర్ఓ విజయప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

104ను ప్రభుత్వమే నిర్వహించాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి: 104ను ప్రభుత్వం నేరుగా నిర్వహించాలని, 104 ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పిలుపుమేరకు మండల కేంద్రమైన పెదపారుపూడిలో ఆరవ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.ఆర్. ఫణికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 ఉద్యోగులకు పెండింగులో ఉన్న రెండు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, బఫర్ ఉద్యోగులకు బకాయి ట్రావెలింగ్ అలయన్స్ వెంటనే చెల్లించాలని, బదిలీ సౌకర్యం కల్పించాలని, మూడు నెలలకు ఒకసారి ఉద్యోగులు యాజమాన్య ప్రతినిధులతో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహించాలని, ఈ డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఫణి వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. వెంకట తేజ తదితరులు పాల్గొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకి వినతి పత్రం అందించారు.

భీమేశ్వర ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ: గుడుల వాడగా ప్రసిద్ధి చెందిన గుడివాడలో దేవస్థానాల అభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని సంకల్పంతో కృషి చేస్తున్నారని వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. శుక్రారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానంలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో భాగంగా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ స్లాబ్ నిర్మాణ పనులను పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, దేవదాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో కోటి 75 లక్షల నిధులతో కాలుక్షేప మండపం, అర్చక క్వార్టర్స్, ఉత్తర ద్వారా గోపురం, సాలహారం నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. పట్టణంలో వివిధ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భక్తులు భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో షణ్ముఖ నటరాజన్, అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, జొగా సూర్య ప్రకాష్, జ్యోతుల శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛభారత్ వంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో పర్యావరణ పరిరక్షణ, ధాన్యము, మొక్కజొన్న సేకరణ, స్పందన, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపట్టాలని మార్గదర్శకాలు జారీ చేశాయన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులతో పాటు ప్రతి ఒక్క ప్రభుత్వ శాఖకు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రామాలు మండలాలు, మునిసిపాలిటీలలో అన్ని రకాల స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను విరివిగా భాగస్వాములు చేయాలన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు మురికి కాలువలు, ఎక్కడపడితే అక్కడ పడేసినవి తొలగించాలన్నారు. ఇందులో ప్రజలను, వాలంటీర్లను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులను భాగస్వాములు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ఓరియంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఇది ఒకగొప్ప అవకాశం అని పంచాయతీరాజ్ శాఖ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈనెల 21వ తేదీన మంగినపూడి సముద్రతీరంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో గురువారం 125 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో దెబ్బతిన్న మొక్కజొన్న, జొన్న పంటల నష్టం వివరాలను నూటికి నూరు శాతం కచ్చితంగా నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు, తహసిల్దార్లు నిర్ణీత నమునాలో వివరాలను సేకరించి పంపాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం పనికిరాదని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరించిన ధాన్యానికి బిల్లుల చెల్లింపు చేసే కార్యక్రమం మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు 38 కోట్ల రూపాయలను ధాన్యం సేకరణ కోసం రైతులకు చెల్లించడం జరిగిందని, ఇంకా దాదాపు 23 కోట్ల రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉందన్నారు. ధాన్యం బిల్లుల చెల్లింపు పై గట్టిగా నిఘా ఉంచి ప్రభుత్వం నిర్ణయించిన ధరలో ఎక్కడా కూడా కోత లేకుండా పక్కాగా చెల్లింపులు జరుగుతున్నాయా లేదా పర్యవేక్షించాలన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా ఎంతో ప్రాధాన్యతనిస్తోందన్నారు. వాటి పరిష్కారానికి కొంత సమయం కేటాయించి నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. జిల్లాలో పరిష్కారం పొందిన అర్జీలు మరలా వస్తున్నాయని వాటిపై సంబంధిత శాఖధిపతులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంతో మొక్కజొన్న రైతుకు మేలు

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి కే. మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించి, తద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ గత కొంతకాలంగా మార్కెట్ లో మొక్కజొన్న మద్దతు ధర తక్కువ ఉండటంతో రైతు నష్టపోకుండా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించాలని సదుద్దేశంతో రూ క్వింటాకు 1, 962/-లు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న రైతులు పంటల వివరాలను నియోజకవర్గం మొత్తం అధికారులు సేకరించడం జరిగిందన్నారు. అనంతరం 50% రాయితీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు జీలగ, పిల్లి పెసర, జనుము, పంపిణీ చేయడం జరిగింది. నియోజకవర్గంలో పచ్చిరొట్ట విత్తనాలు కావలసినవారు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పిటిసి తుమ్మల మురళీకృష్ణ, మొవ్వ ఏడిఏ ఎస్. శ్యామల, మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పిఏసిఎస్ల అధ్యక్షులు తాతినేని వెంకటకృష్ణారావు పరుచూరి రామకృష్ణ, సర్పంచులు రాచూరు ప్రసాద్ బబు ,గుడిపాటి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ బి రామా నాయక్, వైసీపీ నాయకులు చిట్టూరి రమేష్, చిట్టితల్లి, సీతారాంబాబు, రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెడన: పట్టణంలో తోటమూల సెంటర్లో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు బందరు మండలం గోకవరం గ్రామానికి చెందిన పోలగాని వెంకన్న ద్విచక్ర వాహనంపై వస్తుండగా లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు దీంతో స్థానికులు వెంటనే108 వాహనానికి సమాచారం అందించడంతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు దీంతో మృత దేహానికి పంచనామ నిర్వహించి బంధువులకు అప్పగించి కేసు నమోదు చేశామని ఎస్సైరవి చంద్ర కుమార్ తెలిపారు

ప్రతి రైతుకు మద్దతు ధర ఇవ్వాలి: వైఎస్ ఎంపీపీ

విశాలాంధ్ర-చల్లపల్లి: ప్రతి ధాన్యపు గింజా కొంటామన్న ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకుని రైతులకు మద్దతు ధర అందించాలని చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. వ్యవసాయశాఖ సమీక్ష సందర్భంగా ఆఫ్లైన్లో రైతులు ఎంతమంది ధాన్యం మిల్లులకు తోలారు, ఇంకా ఎంతమందికి డబ్బులు రావాలని రాంబాబు ప్రశ్నించారు. ఏవో జి.సాయిసింధు సంబంధిత వివరాలు తెలియచేశారు. ఆఫ్లైన్లో ధాన్యం తోలిన రైతులకు ఆన్లైన్ చేయకుండా మిల్లర్ల వద్దకు వెళ్లి సెటిల్ చేసుకోమని చెప్పటం ప్రభుత్వానికి తగదన్నారు. మిల్లర్ల దోపిడీ అరికట్టేందుకే ఆర్బీకే ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని గతంలో చెప్పిన ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం నేడు మిల్లర్ల ద్వారా డబ్బులు ఇప్పించి చేతులు దులుపుకోవాలని చూడటం దారుణమన్నారు. మిల్లర్లు. ఇష్టానుసారం ధర ఇస్తున్నారనీ, ధాన్యం తోలి 100 రోజులు దాటిన తర్వాత తక్కువ ధర తీసుకుని రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఆఫ్లైన్లో తోలిన ప్రతి రైతుకూ మద్దతు ధర ఇచ్చేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలనీ, తమ డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలియచేయాలని కోరారు. ఎంపీపీ కోట విజయ రాధిక మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటను సాగుచేస్తున్న రైతులు, కౌలురైతులు పంటలను విక్రయించుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంద్నారు. సాగు ప్రారంభం నుంచీ పంట విక్రయించుకునే వరకూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జలజీవన్ మిషన్ పనుల సందర్భంగా తలెత్తుతున్న సమస్యలను చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి వివరించారు. పైపులైన్లు వేసేందుకు సిమెంటు రోడ్ల కింద నుంచీ ఆగర్ వేసినప్పుడు వెంటనే ఆ ఖాళీలను పూడ్చించాలనీ, భారీ వాహనాల రాకపోకలతో రహదారులు ధ్వంసం. అవుతున్నాయని తెలిపారు.

అధికార పార్టీ సర్పంచ్ వాకౌట్

సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలు ఎందుకంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎజెండా ప్రతిని చించివేసి అధికార పార్టీ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు సమావేశం నుంచీ మధ్యలోవెళ్లిపోయారు. మంగళాపురంలో పలు సమస్యలను ఆయన లేవనెత్తారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్ ఎందరున్నారు..ప్రభుత్వ పాఠశాలల నుంచీ ప్రవేటు విద్యాసంస్థల్లో పిల్లలు చేరుతుంటే ఏం చేస్తున్నారంటూ ఎమ్యీవోను ప్రశ్నించారు. ఎంపీపీ కోట విజయరాధిక, ఇన్చార్జి ఎంపీడీవో అరుణకుమారి, ఈవోఆర్డీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: ప్రభుత్వం భారీగా విద్యుత్ చార్జీలను పెంచడాన్ని బీసీ నాయకులు, జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు ఆక్షేపించారు. కేటగిరీలను రద్దుచేసి ఆరు శ్లాబుల రూపంలో విద్యుత్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచి సామాన్యుని నుండి సంపన్నుల వరకు విద్యుత్ చార్జీల భారం మోపారని తెలిపారు. విద్యుత్తు ట్రూ అప్ చార్జీలను వినియోగదారుడికి వడ్డిస్తూ నేడు సర్దుబాటు చార్జీలు అంటూ మరోసారి విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారని పేదమధ్య తరగతి వర్గాలకు పెంచిన విద్యుత్ చార్జీలు పెను భారంగా మారాయని వీటిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చార్జీలు పెంచలేదని చెబుతూ ఇప్పటికీ అనేక మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని మరోవైపు సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు వేయడం సర్కారు మోసపూరిత వైఖరి తెలియజేస్తుందని గడ్డం రాజు తీవ్రంగా విమర్శించారు.

శివశంకర్‌రావు మరోకేసు కొట్టివేత

విశాలాంధ్ర-మచిలీపట్నం: మాడివడ శివ శంకర్‌రావు అలియాస్ వేకనురు శంకర్ మీద గతం లో నమోదైన మరో కేసును కొట్టివేసస్తూ స్థానిక ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తీర్పు వెలువరించారు. 2016లో స్థానిక రైతు బజార్ దగ్గర ఒక వ్యక్తిని కత్తి తో బెదిరించాడని ఆరోపణలతో కేసు నమోదు అయినది, ప్రాసిక్యూషన్ వారి తరపున సరి అయిన ఆధారాలు లేనందున, పై విధంగా కోర్టు వారు తీర్పు వెలువరించారు, డిఫెన్స్ లాయర్ గా నున్న అరవింద్ మాదివాడ శివ శంకర్ రావు తరపున వాదించారు.

కేబీఎన్‌లో ఎంఎస్సీ డేటా సైన్స్ కోర్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాలలో రాష్ట్రంలోనే మొదటి సారిగా ఎంఎస్సీ (డేటా సైన్స్) కోర్సును ప్రవేశ పెడుతున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డీమ్డ్ యునివర్శిటీలు మినహా సాధారణ విద్యా కోర్సులను నిర్వహించే కళాశాలల్లో రాష్ట్రంలోనే మొదటి సారిగా తమ సంస్థ ఈ పీజీ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనుందన్నారు. ఉన్నత విద్యామండలి, యుజీసీ తదితర సంస్థల నుంచి ఈ కోర్సుకు అవసరమైన అనుమతులు మంజూరయ్యాయన్నారు. విద్యార్థుల ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే కోర్సులను అందించేందుకు తమ సంస్థ పాటుపడుతుందన్నారు. అలాగే ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న అవకాశాలను విద్యార్థులకు అందుకునే దిశగా వారిని ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు తమ అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కంప్యూటర్‌సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, బీవోక్, తదితర డిగ్రీ కోర్సులను పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అదేవిధంగా బీటెక్‌లో సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, ఈ అండ్ ఐటీ కోర్సులు పూర్తి చేసిన వారు సైతం ఈ ఎంఎస్సీ (డేటా సైన్స్) కోర్సు చేయటానికి అర్హులని తెలిపారు. ప్రధానంగా ప్రపంచ వ్యాపితంగా డేటా ఎనలిస్టుల కొరత అత్యధికంగా ఉందన్నారు. ఈ రంగానికి సంబంధించి ఏడాదికి సుమారు 25 వేల మంది ఉద్యోగుల కొరత ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. అలాగే డేటా సైంటిస్, డేటా ఎనలిస్ట్, మిషన్ లెర్నింగ్ ఇంజనీర్, బిజినెస్ ఇంటిలజెన్స్ ఎనలిస్ట్, డేటా ఇంజనీర్, బిగ్ డేటా ఇంజనీర్, డేటా విజువలైజేషన్ డవలపర్, డేటా ఆర్కిటెక్ట్, డేటా మినింగ్ ఇంజనీర్, డేటా స్ట్రేటజిస్ట్ తదితర జాబ్‌లకు సంబంధించి ఈ కోర్సు చేసిన వారు అర్హులని వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర-పెడన: పెడన మరియు పరిసర గ్రామాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాయిన్ కావాలని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రామారావు పిలుపునిచ్చారు. అధ్యాపకులు అందరూ ఇప్పటికే వివిధ గ్రామాల్లో పర్యటించి విద్యార్థులకు తమ కళాశాలలో అడ్మిషన్ పొందాలని చూస్తున్నారని లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగ రవి తెలియజేశారు. కళాశాలలో జనరల్ కోర్సులు ఎంపీసీ,బైపిసి, సీఈసీ మరియు వృత్తివిద్యా కోర్సులు ఓ. ఏ యస్ మరియు ఏ టీ కోర్సులు ఉన్నాయని మరి ఇంగ్లీష్ మీడియం లలో బోధన కలదని విద్యార్థులు తమకు నచ్చిన గ్రూపు మరియు మీడియంలో చదవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. వి నిరంజన్, సైదా, రూప నాగశ్రీ, శ్రీను బాబు, రాజ్యలక్ష్మి, గంగాధర్, గిరి, విజయ్, ఆనందరావు, ఉదయ భాస్కర్, మరియు రిటైర్డ్ డివి ఈవో మట్టా.రాధాకృష్ణ మూర్తి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందరూ పుస్తకాలు చదవాలి

విశాలాంధ్ర-ఘంటసాల: పుస్తక పఠనం ప్రతి ఒక్కరు అలవరుచుకుంటే మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా ఎంతో జ్ఞానం లభిస్తుందని ప్రతి ఒక్కరూ పుస్తకాలు, పేపరు చదివే అలవాటు చేసుకోవాలని శాఖ గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈక్యాంప్ లో భాగంగా విద్యార్థుల చేత కథలు, పుస్తకములు చదివించడం జరిగినది. అనంతరం మ్యూజికల్ చైర్, పాటల పోటీలను నిర్వహించడం జరిగినది. గెలుపొందిన విద్యార్థులు నిస్సి, సిద్ధు, కృష్ణకు బహుమతులు ప్రదానం చేశారు.

అగ్నిప్రమాద బాధితులకు న్యాయం చేస్తా

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టం వాటిల్లిన బాధితులు శుక్రవారం ఈవోను కలిశారు. దీని ఈవో సానుకూలంగా స్పందిస్తూ అగ్నిప్రమాదం గురించి తమకు పూర్తిగా తెలుసునని, బాధితులకు నష్టపరిహారం ఇవ్వడం, ఒక సంవత్సరం పాటు అద్దెలీజు లేకుండా ఉండునట్లు, షాపులకు పక్కా బిల్డింగ్ ఏర్పాటు చేయడంపైన తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి కార్యనిర్వహణాధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైకుంటరావు దేవస్థానం నందు జరుగుచున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మున్నేటి అవతల జరుగుతున్న ఆడిటోరియం అభివృద్ధి పనులు, డార్మెటరీ, కేశఖండశాల తదుపరి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు సూచించారు. ఏఈ రాజు, కాంట్రాక్టర్ రవి పాల్గొన్నారు.

సీఎంకు ప్రవీణ్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డా. యలమంచిలి ప్రవీణ్ ప్రశంసించారు. దళిత క్రైస్తవులకు అండగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. 1998లో టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ని తక్షణమే క్యాన్సిల్ చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తమ వినతులపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించారని, వీటన్నింటినీ పరిష్కరించే దశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. ఎంపీపీ షేక్ మలక్ బషీర్ మాట్లాడుతూ, మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. పలు శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమావేశంలో వివరించారు. పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కోర్టు ప్రకటన

In the District Consumar Commission -II Krishna At Vijayawada C.C No: 57/2023

బిట్వీన్ :-

మోటూరు రామయ్య ....ఫిర్యాదిదారుడు

మరియు

టయోటా కిర్లోస్కర్ మోటర్స్ ప్రవేట్ మరియు లిమిటెడ్ మరియు ఇతరులు....ఎదురుపార్టీలు

టు,

5వ ఎదురు పార్టీ :

రాధా మాధవ్ కార్స్ ప్రవేట్ లిమిటెడ్,(ఎజెంట్),రిజిష్టరు ఆఫీసు,1-5-110 , జాతీయ రహదారి-5, ఆంధ్ర సీడ్ కార్పోరేషన్ లిమిటెడ్,ప్రక్కన ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా-521108

పై నెంబరు గల కన్జ్యూమర్ కేసులో 5వ ఎదురు పార్టీఅయిన మీ హాజరు నిమిత్తం ది.15-06-2023 న కు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదిన 5వ ఎదురు పార్టీ అయిన మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల మీరు గాని, మీ తరుపు వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ది. 15-06-2023 వతేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హజరై తమకు గల అక్షేపణలు తెలువుకోసవలెను. లేనియెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-06-2023

ఇట్లు:- సర్రా నాగేశ్వరరావు

న్యాయవాది, పటమట, విజయవాడ-10

విశాలాంధ్ర ఎన్‌టీఆర్ జిల్లా

హైకోర్టు తీర్పుపై సీపీఐ హర్షం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన జీఓ-1ని రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సీపీఐ నగర సమితి హర్షం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను అణిచివేసే ఉద్దేశంతో వారు ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసనకు ప్రజల్ని సమీకరించేందుకు ప్రభుత్వం అడ్డుతగులుతూ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన జీవో-1కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు తమ నిరసనని వ్యక్తం చేశాయి. ప్రభుత్వం మొండి వైఖరితో మరింత పకడ్బందీగా జీవోను అమలు చేయాలని చూసింది. మంత్రులు పర్యటన సందర్భంలో రాజకీయ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని విపరీతంగా పెంచింది. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు హైకోర్టు ఇచ్చిన వైసీపీ ప్రభుత్వానికి ఈ తీర్పు చెంప దెబ్బ వంటిది. ఇకనైనా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ విధానాలు విడనాడి ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు ఉండాలని సీపీఐ నగర సమితి కోరుతోందని నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు తెలిపారు.

ఆడబిడ్డల కన్నీళ్లు పట్టవా?

- రెజ్లర్లకు న్యాయం జరిగే వరకు పోరు
- ఏపీ మహిళా సమాఖ్య, ఐద్వా, ప్రజాసంఘాల డిమాండ్
- సిద్ధార్థ కాలేజీ, లెనిన్ సెంటర్ వద్ద సంతకల సేకరణ

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): మోదీ ప్రభుత్వానికి ఆడబిడ్డల కన్నీళ్లు పట్టావా అని మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ మహిళ సమాఖ్య, ఐద్వా, పీడబ్ల్యూఓ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పీబీ సిద్ధార్థ కళాశాల, సాయంత్రం లెనిన్ సెంటర్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వ యవనికపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన మహిళా రెజ్లర్ల కన్నీళ్లు మోదీ ప్రభుత్వానికి పట్టట్లేదని దుర్గాంబ విమర్శించారు. బీజేపీ ప్రవర్తిస్తున్న తీరు సామాజిక నేరమని, జరిగిన తప్పును సరిదిద్దకపోగా తప్పుచేసిన వారిని మోదీ ప్రభుత్వం సమర్థిస్తూ మరింత పాపానికి ఒడిగడుతుందన్నారు. నాడు ఒలింపిక్స్‌లోనూ, ఇతర అంతర్జాతీయ స్పోర్ట్స్ ఈవెంట్స్ లోనూ పతకాలు సాధించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింప జేసిన మహిళా రెజ్లర్లు, నేడు రెజ్లింగ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ లైగింక వేధింపులకు గురి చేస్తుంటే, తాము ఆ దుర్మార్గుడి బారినపడ్డామని కన్నీళ్లు పెట్టుకుంటే వారి కన్నీళ్లు తుడవకపోగా కనీసం వారికి జరిగిన అన్యాయాన్ని వినే పరిస్థితిలో కూడా ప్రధాని మోదీలేరన్నారు. దేశంలో బడాబాబుల కోసం కేంద్రం పని చేస్తోందని, మోదీ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ డివిజన్ నాయకులు బి.శాంత, ఐద్వా నాయకులు శ్రీదేవి, పీఓడబ్ల్యూ పద్మ, ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవింద రాజు, లంకే సాయి, డీవైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): ఎన్టీఆర్ జిల్లాలో 2023-24కు ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో సీట్లు భర్తీ చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఐటీఐల్లో చేరే విద్యార్థులు జూన్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని, లేనియెడల కౌన్సెలింగ్ సమయంలో దరఖాస్తులు తిరస్కరిస్తామన్నారు. వివరాలకు 9490639639, 7780429468 సంప్రదించాలని సూచించారు.

నూతన వధువరులకు తాతయ్య ఆశీర్వాదం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: స్థానిక కంఠంనేని ఫంక్షన్ హాల్‌లో, విజయవాడ పార్లమెంటు టీడీపీ మహిళా అధ్యక్షురాలు, విజయవాడ 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, సురేష్ దంపతుల కుమారుడి వివాహం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై వధూవరులను ఆశీర్వదించారు. చింతల సీతారామయ్య, పొందూరి వెంకటేశ్వరరావు, పొందూరి సుధాకర్, పొన్నం బాలాజీ, ఉమ్మినేని పుల్లారావు, మాదినేని వెంకటరావు,పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు,కంచేటి రాంబాబు, మేకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో నర్సులు హీరోలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): వైద్య రంగం ద్వారా సేవలందించే వారిలో సగానికి పైగా నర్సులు ఉంటారని వారి సేవలు వేలకట్టలేనివని రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం సౌరీ బాల కొనియాడారు. శుక్రవారం రైల్వే ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సౌరీబాల హాజరయ్యారు. అంతకుముందు ముందు లేడీ విత్ లాంప్-ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకుని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది జ్యోతి వెలిగించి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ వి.సునీల్ కుమార్, ఎసిఎమ్ డా. జైదీప్,రైల్వే ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది,రోగులు,పాల్గొన్నారు.

నర్సులే అసలైన మాతృమూర్తులు: విద్యాసాగర్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్): వైద్యరంగంలో నిస్వార్థమైన సేవలలో తరిస్తున్న నర్సులే ప్రతి ఒక్కరికి అసలైన మాతృమూర్తులని వారి సేవలు రోగుల హృదయాలలో ఎన్నటికీ చిరస్మరణీయులుగా నిలుస్తా రని ఏపీఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్క రించుకుని శుక్రవారం గాంధీనగర్లోని ఏపీఎన్జీఓ హోమ్‌లో నర్సులకు ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దంతవైద్యశాలకు చెందిన కె. శివలీల, వి.రాణి, పాత ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కె. ఇందిరాదేవి, విజయశ్రీ, సిహెచ్ కళ్యాణి, టి తల్లిత, యం దుస్సీరాణి, నూతన జనరల్ ఆసుపత్రికి చెందిన ఎస్.కె. షమావల్లాబేగం, డి.కనకదుర్గలను ఘనంగా సన్మానిం చారు. ఏపీఎన్జీఓ అసోసియేషన్ కోశాధికారి బి సతీష్ కుమార్, సహాధ్యక్షులు బి వి రమణ, ఉపాధ్యక్షులు యం రాజబాబు నగరశాఖ కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీరామ్, కె. సంపత్ కుమార్, వి.వి. ప్రసాద్, నాజీర్ ఉద్దీన్ కాశీంసాహేబ్, శివశంకర్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర-విస్సన్నపేటటౌన్: విస్సన్నపేట మండలంలో మట్టి మాఫియా ఆగినట్లే ఆగుతూ, ముందుకు సాగుతూ యథేచ్ఛగా మట్టి మాఫియా కొనసాగుతోంది. పొరుగు నియోజకవర్గంలోని అధికారపార్టీ నేతల అండతో ఇది సాగుతున్నట్లు గతంలో ఆరోపణలు రావటం, దీనిపై 'విశాలాంధ్ర'లో కథనం వెలువడటంతో అధి. కారులు అప్పట్లో హడావిడిగా దాడులు చేసి, మైలవరం నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున తరలి వస్తున్న ఆరు మట్టి ట్రాక్టర్లను పట్టుకున్నారు. సదరు ట్రాక్టర్ల యజ మానులు అధికారపార్టీ నేతల అండ తమకు ఉందని బహిరంగ వ్యాఖ్యలు చేస్తూ, మరుసటిరోజునే వాహనాలను విడిపించుకు వెళ్లారు. అధికారులు మాత్రం పట్టుకున్న వాహనాలకు జరిమానా విధించామని అప్పట్లో అధికారులు ప్రకటించారు. నాటి నుంచి తిరిగి రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ నుంచి నిరాటంకంగా విస్సన్నపేటకు మట్టిని తరలిస్తున్నా, అధికారులు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు స్థానికంగా ఉండే ట్రాక్టర్ యజమానులతో ఒకటి, రెండు ట్రాక్టర్ల మట్టిని తీసుకొస్తున్నా, స్థానిక అధికారులు ఒక్కసారిగా తమపై విరుచుకుపడుతున్నారని స్థానిక ట్రాక్టర్ల యజమానులు, ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై స్థానిక అధికారులను విచారించగా, వెంటనే సంబంధిత మట్టి రవాణా వాహనాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చింతలనర్వలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గంపలగూడెం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. శుక్రవారం చింతల నర్వలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొని తమ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను వివరించారు. ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోట శ్యామ్యూల్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు జి చెన్నకేశవరెడ్డి, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాపురంలో అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-వీరులపాడు: పిల్లల విద్య వారి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వ నడుస్తుందని నందిగామ నియోజకవర్గ శాసనసభ్యుడు మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. శుక్రవారం నిర్వహించిన నాడు -నేడు కార్యక్రమంలో భాగంగా రూ.40 లక్షల అంచనా వ్యయంతో 2 అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను పెద్దాపురం గ్రామంలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి దని,ప్రభుత్వ విద్యా విధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద,మధ్యాహ్న భోజన పథకం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా పెద్దాపురం గ్రామంలో స్మశాన వాటికకు ఐదు లక్షల రూపాయలు అంచనా వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

రేపు జాతీయస్థాయి పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): విజయవాడ ఆర్ట్స్ సొసైటీ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 14న స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కాలేజీలో జాతీయస్థాయి వాటర్ కలర్ పెయింటింగ్ పోటీలు, చిత్ర కళా ప్రదర్శన ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహిస్తున్నట్టు సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అల్లు రాంబాబు, యు.వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ చిత్ర ప్రదర్శనలో పాల్గొనటానికి వాటర్ పెయింటింగ్ కళాకారులు కేరళ, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, గోవా, కర్ణాటక, తెలంగాణ నుంచి 40 మంత్రి ప్రొఫెషనల్ చిత్రకళాకారుల పాల్గొనున్నారన్నారు. ముఖ్య అతిథిగా భారతీయ చిత్రకారులు వాసుదేవ్ కామత్(ముంబై) రానున్నారన్నారు. ముగింపు కార్యక్రమంలో మఖ్య అతిథికి చిత్రకళా తపస్వీ బిరుదు ప్రదానంతోపాటు విజేతలకు బహుమతులు, సన్మానాలు ఉంటాయన్నారు. కళాసాగర్, గిరిధర్ పాల్గొన్నారు.

అంకమ్మ వెండి తాపడానికి విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానంలో శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడము తయారు చేయుటకు సికింద్రాబాద్ నగరానికి చెందిన వై.శ్రీనివాసరావు శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ వారు రూ.5,116, వై పద్మశ్రీ యారో లాజిస్టిక్స్ వారు రూ.5,116 ఆలయ ధర్మకర్త కోలా రామారావుకు అందజేశారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

అన్నదానానికి కూడా: అమ్మవారి నిత్యాన్నదాన పథకానికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం నర్సాయ పాలెం గ్రామ వాస్తవ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, మల్లిక దంపతులు 11,116 విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. పూజారులు, వేద పండితులు వారిని ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఆలయ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **POLEPALLI ANANTA VENKATA SUBBARAO (Old Name), S/o.ANANTHA RAMULU**, resident of Bhavanipuram, Vijayawada, NTR Dist, Andhra Pradesh. I changed my name to **POLEPALLI ANANTHA VENKATA SUBBA RAO** Henceforth, I will be known as **POLEPALLI ANANTHA VENKATA SUBBA RAO.**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT VIJAYAWADA
ACP No. 321 of 2021

Between:
CHIRANJEEVA CHIT FUNDS PVT. LIMITED Vijayawada Branch, rep. by It's Foreman, **Ramisetty Mohan Rao S/o. Nageswara Rao - DISPUTANT**

AND

Surapaneni Bala Venkata Ramana and Others **- OPPONENTS**

To,
1.Kadiyam Vijay Kumar, S/o Bala Showry, Resident of Flat No. 52, Ghantas Evenue, Near RCM Church, Vijayawada-8. **(Opponent No. 2)**
2. Potla Nicholas, S/o.Moses, Resident of D.No.9-59, Jangam Veedhi, Pulla (Post), Bhima dole Mandal, West Godavari District. **(Opponent No. 4)**
3. Pendyala Santhi Raju, S/o. Lakshma Reddy, Resident of D.No.43-19-11, American Hospital Road, Block No.89, Ajith Singh Nagar, Vijayawada-15. **(Opponent No. 5)**
(Opponents No. 2, 4 and 5)

Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **19-05-2023** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **19-05-2023 at 10-30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Vijayawada)

T.Anjaneyulu, Advocate,
D.No.27-17-5, Peddibhotla Vari Street
Governorpet, Vijayawada-2
Date of Adjournment: 19-05-2023

ప్రకటన / పోయినవి

మా క్లయింట్ అయిన **శనక్కాయల శ్రీ లక్ష్మి, W/o.(లేటు) సత్యనారాయణ,** వయస్సు 73 సం.లు, నివాసము : FF1, వెంకటసాయిటవర్స్, ఆచార్య వీధి, గొల్లపూడి, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యులు గారి సంజాయిషీ పొంది తెలియజేయునది.

డి.21-07-1988వ తేదీన **కొమ్మూరు లక్ష్మయ్య** గారి వద్ద కేతన కొండ గ్రామ సర్వే నెం. 19/2ఎ దాఖలా 60 సెంట్లు భూమిని నా క్లయింట్ భర్త గారు అయిన **శనక్కాయల సత్యనారాయణ** గారు కొనుగోలు చేసికొని విజయవాడ సబ్ రిజిస్టర్ వారి కార్యాలయము నందు **డాక్యుమెంట్ నెం.3683/88**గా రిజిస్టర్ చేయించుకొని యున్నారు. నా క్లయింట్ భర్త గారు అయిన **శనక్కాయల సత్యనారాయణ** గారు **డి.30-11-2016వ** సం.న కాలం చేసినారు. దర్మిలా నా క్లయింట్ సదరు ఆస్తి ఒరిజినల్ దస్తావేజును మరియు ఒరిజినల్ పట్టాదార్ పాస్‌బుక్ ఖాతా నెం.390, పాస్‌బుక్ నెం.**06PD80005000109**ను తీసుకొని, **డి.02-05-2023 మధ్యాహ్నం 2.గం.లకు** తన ఇంటి నుండి ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీసుకు పైన తెలిపిన ఆస్తి అమ్ముటకు వెళ్ళగా, సదరు డాక్యుమెంట్‌లు కలిగిన బ్యాగ్ కనపడలేదు సదరు. నా క్లయింట్ వెంటనే తన ఇంటి నుండి ఇబ్రహీంపట్నం రిజిస్టర్ ఆఫీసుకు వెళ్ళిన దారిలో వెతికినను, పైన తెలిపిన రెండు డాక్యుమెంట్స్, నా క్లయింట్‌కు దొరకలేదు అవి మార్గమధ్యములో ఎక్కడో పడిపోయినవి. కావున దయవుంచి, ఎవరికైనా సదరు డాక్యుమెంట్లు దొరికినచో, ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు. ఒకవేళ ఎవరైనను సదరు నా క్లయింట్‌కు సంబంధించిన పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు, ఒరిజినల్ పట్టాదార్ పాస్‌బుక్‌ల పై గాని ఏ విధమైన లావాదేవీలు జరిపినచో, నా క్లయింట్ తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ కేసులకు బాధ్యులగుదురు.

Ch. వీర రాజు, న్యాయవాది,
విజయవాడ. సెల్ : 9849139522.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలపై వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని రహదారి భద్రతా కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శుక్రవారం రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రవాణా, పోలీస్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, నగర పాలక సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ రహదారుల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ఎం.పురేంద్ర, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్‌మోషే పాల్గొన్నారు.

బైక్ ఆపమని కోరితే.. ఢీకొట్టాడు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో బైక్ అపామని కోరితే కానిస్టేబుల్‌ను ఢీ కొట్టి వెళ్లిపోయాడు. ఈ ఘటన శుక్రువారం విజయవాడ గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.అర్ధరాత్రి గుణదల పోలీసులు పడవలరేవు సెంటర్ వాహనాల తనిఖీలు చేస్తున్నారు. యాక్టివా వాహనం పై వస్తున్న వ్యక్తిని కానిస్టేబుల్ విజయ్‌కుమార్ అపేందుకు ప్రయత్నంచాడు. దీంతో గుర్తుతెలియని వ్యక్తి వేగంగా కానిస్టేబుల్‌ను ఢీకొట్టి వాహనాన్ని అక్కడే వదిసే పారిపోయాడు. ఈఘటనలో కానిస్టేబుల్‌ను రెండు కాళ్ళకు, కంటి పై గాయాలైయ్యాయి. వాహనాన్ని ఎక్కడో దొంగలించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈఘటన పై దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర-తిరువూరు: ఖరీఫ్ సీజన్లో భూసారం పెంపుకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు తిరువూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జీ కెనడి తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సభ్యుల సమావేశం నిర్వహించారు. 50 శాతం సబ్సిడీపై క్వింటాల్ ధర రూ 3950 కి పచ్చిరొట్ట విత్తనాలను రైతులు రైతు భరోసా కేంద్రాల్లో పొందవచ్చునని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హుల జాబితాలను ఈ నెల 15 నుంచి ఆర్బీకెలలో అందుబాటులో ఉంచుతామని, ఏవైనా లోపాలు ఉంటే తెలియజేయవచ్చునని కెనడీ సూచించారు. ఈ కార్యక్రమంలో సలహా మండల అధ్యక్షుడు గజ్జల సీతారామయ్య, మండల వ్యవసాయ అధికారిణి పి పద్మ పాల్గొన్నారు.

చదరంగంలో విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం కొనసాగాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్దేశించిన షెడ్యూల్ మేరకు విద్యార్థులకు చదరంగంలో శిక్షణ ఇచ్చారు. పుస్తక పఠన ఆవశ్యకతను గ్రంథాలయ అధికారిణి పద్మావతి వివరించారు. తెలుగు భాషలో గ్రామర్ ప్రాధాన్యతను తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు తెలియజేశారు. సైన్స్ సబ్జెక్టులో ముఖ్యాంశాలను జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయిని భరతకుమారి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జె శ్రీలత పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి మహాయజ్ఞంలో సీఎం జగన్

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట): విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన అష్టోత్తర శతకుండాత్మక (108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞంలో పాల్గొన్న సీఎం వైయస్. జగన్ శుక్రవారం హాజరయ్యారు. ఏపీ సర్వతోముఖాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ మహా యజ్ఞంలో సీఎమ్ జగన్మోహనరెడ్డి యజ్ఞ సంకల్పం తీసుకుని గోశాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కపిల గోవుకు హారతి ఇచ్చి, అఖండ దీపారాధనలో పాల్గొన్నారు. అనతంరం సీఎం వైయస్.జగన్‌కు వేదపండితులు ఆశీర్వాదాలు అందజజేశారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-తిరువూరు: మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి, జీవనోపాధి మెరుగుపరచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ కస్తూరిబాయ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెప్మా సభ్యులైన మహిళలు ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను శుక్రవారం సందర్శించిన ఆమె పొదుపు సంఘాల పనితీరును ప్రశంసించారు. గ్రూపులుగా ఏర్పడి మహిళలు మంచి వ్యాపారవేత్తలుగా రాణించాలని, వినూత్న ఆలోచనలతో మంచి పేరు ప్రఖ్యాతలు గడించడంతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. కమిషనర్ బాలకృష్ణ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

టాస్క్‌తో హెచ్‌డీఎఫ్‌సీ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): కొత్త గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీఇఅండ్‌సి శాఖ పరిధిలో లాభాపేక్ష లేని సంస్థ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఒక ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి. ఒప్పందం ప్రకారం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఇప్పుడు 'టాస్క్'తో రిజిస్టర్ అయిన 700 సంస్థల్లోని అతి పెద్ద ప్రతిభావంతుల సమూహాన్ని యాక్సెస్ చేయగలరు. ఈ ఒప్పందంపై టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో టాలెంట్ అక్విజిషన్ హెడ్ రంగ సుబ్రమణీయన్, తెలంగాణ ప్రభుత్వ టాస్క్ అధికారుల సమక్షంలో సంతకాలు చేశారు.

నేడు కోనాడ అశోక్ సూర్య విశిష్ట అవార్డుల ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): గాన గంధర్వమధుర గానశేఖర ఘంటసాల అవార్డు గ్రహీత డాక్టర్ కోనాడ అశోక్ సూర్య పేరుమీద వారి కుటుంబ సభ్యులు కళారంగానికి చెందిన 8 మంది, వైద్య రంగానికి చెందిన మరో 8 మందికి వైద్య, కళారంగంలో విశిష్ట ప్రతిభ కనబర్చిన ప్రముఖులకు డాక్టర్ కోనాడ సూర్య విశిష్ట కళాపురస్కారాలు ఈనెల 13న (నేడు) హోటల్ మురళి ఫార్చ్యూన్ లో ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు కోనాడ కుమార్తె డాక్టర్ లావణ్య, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ గోళ్ళ నారాయణ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరులతో మాట్లాడారు. రాజేష్, రాకేష్,మేనల్లుడు గోకుల్ హరీష్,పాల్గొన్నారు.

నర్సుల సేవలు ప్రశంసనీయం: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో ప్రాణాలను సైతం లెక్కచేయక వైద్య రంగంలో రోగులకు సేవలందిస్తూ వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకువస్తున్న నర్సులు ప్రశంసనీయులని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి నర్సులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ దంత వైద్యశాల, ప్రభుత్వ జనల్ ఆసుపత్రి, ఇబ్రహీంపట్నం, చందర్లపాడు, వత్సవాయి, గంపలగూడెం, కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందిస్తున్న కే.శివలీల, బీ.విజయశ్రీ, కే.రత్నకుమారి, బీకే.అంజలి, సీహెచ్‌వీ.కృపాసమాదానం, పీ.వలయశ్రీ, ఎం.మేరికుమారి, డీ.మౌలికలను సన్మానించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, సూపరిండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నళినిదేవి, జిల్లా టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: శ్రావణ్

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రతి గంట,ప్రతి రోజు రాష్ట్రంలో ప్రజా స్వామ్యం బతికే ఉందని నిరూపించుకోవాల్సిన దౌర్భగ్య దుస్థితి నెలకొంది అని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలో అరాచక, రాక్షస పాలన సాగుతోంది అనటానికి జీవో నంబర్ 1 పై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సుమారుగా 400 పాలసీ జీవో లపై హైకోర్టులో పిల్ ధాఖలు అయ్యాయి అన్నారు. విధాన,పాలనా పరమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వానికి ఉన్న హక్కు కానీ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకొని,ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదు అన్నారు. శనివారం ఉదయం అమరావతి రైతులకు జరుగుతున్న అన్యాయంపై తమ పార్టీ విజయవాడ నుండి అమరావతి వరకు మహాపాదయాత్ర చేపట్టబోతున్నాం అన్నారు. శాంతియుతంగా తాము చేపట్టే మహా పాదయాత్రకు పోలీసులు అడ్డుకుంటే జరగబోయే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుంది, పోలీసులు అడ్డుకుంటే ముఖ్యమంత్రి జగన్ ఇంటిని చుట్టుముడతాం అని హెచ్చరించారు. పార్టీ నాయకులు పరసా సురేష్ పాల్గొన్నారు.

టాటా టీ గోల్డ్ మై టర్న్ టు కేర్ ప్యాకేజింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ మాతృ దినోత్సవ వేళ ఆ మాతృప్రేమకు నివాళులర్పించేందుకు టాటా టీ వైవిధ్యమైన పోర్ట్ ఫోలియోకు చెందిన టాటా టీ గోల్డ్ కేర్ ఇప్పుడు 'మై టర్న్ టు కేర్' అంటూ నూతన ప్రచారం ప్రారంభించింది. దీనిలో భాగంగా వినియోగదారులు తమ తల్లితో కలిసి ఉన్న చిత్రంతో కూడిన టాటా టీ గోల్డ్ కేర్ ప్యాక్ ను ప్రత్యేకంగా తీర్చిదిద్ది ఆ వినియోగదారులకు అందించనుంది. ఈ వినూత్నమైన, వ్యక్తిగతీకరించిన ప్యాక్ లో తమ మాతృమూర్తికి వినియోగదారులు అందించిన ప్రత్యేక సందేశం సైతం ఉంటుంది. వేయి మంది వినియోగదారులకు ఈ ప్యాక్ ను నేరుగా ఇళ్లకు రెండు నుంచి నాలుగు వారాల వ్యవధిలో డెలివరీ చేస్తారు.

టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్ ప్లాన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏలైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ లైఫ్) తమ ప్రతిష్టాత్మకమైన యాన్యుటీ (గ్యారెంటీడ్ ఇన్‌కమ్ ఫర్ లైఫ్) ప్లాన్ కోసం అత్యంత శక్తివంతమైన వెర్షన్ టాటా ఏఐఏ లైఫ్ ఫార్చ్యూన్ గ్యారెంటీ పెన్షన్‌ను విడుదల చేసింది. ఈ నూతన వెర్షన్‌లో అత్యంత కీలకమైన అంశాలను మెరుగు పరిచారు. వీటిలో అత్యధిక యాన్యుటీ రేట్లు, మరణ ప్రయోజనాలు వంటివి ఉండటం చేత వినియోగదారులు తమ గోల్డెన్ ఇయర్స్‌లో ఆర్థికంగా స్వేచ్ఛను, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందగలరు.

బాప్‌గార్డ్ మిషన్ అందజేత

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాప్‌గార్డు మిషన్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ప్రారంభించారు. స్వర్ణ టోల్ ప్లాజా రూ.17.4 లక్షలతో కొనుగోలు చేసి బాప్‌గార్డ్ మిషన్‌ను కంచికచర్ల గ్రామపంచాయతీకి అందజేశారు. సామాజిక బాధ్యతగా సియస్ఆర్ నిధులతో కంచికచర్ల పారిశుద్ధ్య మెరుగుదలకు బాప్‌గార్డు మిషన్‌ను అందించిన స్వర్ణ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అభినందించారు. ఎంపీపీ మలక్ బషీర్, వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, ఎంపీటీసీ నన్నపనేని నరసింహారావు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయము - చందర్లపాడు

ఆర్.సి.నెం. 1/2022/ఎ తేది:-08-05-2023.

ఎన్‌టీఆర్ జిల్లా చందర్లపాడు మండలము పరిధిలోని కాసరబాద గ్రామపంచాయతీ **ఉస్తేపల్లి-చింతపల్లి** ఫెర్రీ నందు **2023-2024 & 2024-2025** సం.లకు **(డి.15-05-2023 నుండి డి.14-05-2024** వరకు(అనగా **12** నెలలకు) కాలమునకు కృష్ణా నదిపై పడవలు/బల్లకట్టు ట్రిప్పి సుంకం వసూలు చేయుటకుగాను **డి.15-05-2023 వ తేదీ సోమవారము ఉదయం 11.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము** నందు బహిరంగ వేలం నిర్వహించబడును.

కె. జ్యోతి
మండల పరిషత్ అభివృద్ధి అధికారి
మండల ప్రజా పరిషత్, చందర్లపాడు